



## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..!

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -114 ఆదివారం 13 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

- తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన
- మీడియాతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



2లో

## ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ భారత్ చిత్రపటాన్ని బహూకరించిన మాధవ్

చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడమంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లేనన్న తెలంగాణ బీజేపీ



2లో

## కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...

### కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!

మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థిని

తమ హాస్టల్ కు వస్తే కౌన్సెలింగ్ ఇస్తానన్న విద్యార్థి

కూల్ డ్రింక్ లో మత్తుమందు..

స్పృహ కోల్పోయిన విద్యార్థినిపై అత్యాచారం

నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు



2లో



## రిజర్వేషన్ల వ్యతిరేకులకు సంఘ బహిష్కరణ

- బిసి రిజర్వేషన్లను సవాల్ చేస్తూఎవరైనా కోర్టుకు వెళ్తే ఉద్దండులైన
- న్యాయవాదులను నియమిస్తా
- అండగా నిలిచి రిజర్వేషన్లనుకాపాడుకోవాలి
- బిసి రిజర్వేషన్లనుతొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర బిజెపి నేతలదే
- కేంద్రంలోని తెలంగాణమంత్రులు మోదీ మెడలు వంచాలి
- పంచాయతీరాజ్‌లో రిజర్వేషన్లు50శాతం దాటొద్దని చట్టం చేసిందేకెసిఆర్
- తనను కలిసిన బిసినేతలతో సిఎం రేవంత్‌రెడ్డి

# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

## న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఇదే ఛాన్స్

### నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

హైదరాబాద్,**జులై12(జర్నలిస్ట్ వార్త):**న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..మిగతాది 2లో...




## అనురాగ్ యూనివర్శిటీలో ప్రమాదం

- పోచారం పీఎస్ పరిధిలో ప్రమాదం
- స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలు
- ఇద్దరు కూలీల పరిస్థితి విషమం





## మరోసారి ఢిల్లీకి..!

కేంద్రమంత్రులతో భేటీలు

రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ

ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

అమరావతి,**జులై12(జర్నలిస్ట్ వార్త):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, మిగతాది 2లో...



## బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది..



రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది: లక్ష్మణ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్

జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్

బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడమంటే బీసీలను మరోసారి మోసగించడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని... ఆ బిల్లుపై ఏమీ తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రపతి వద్ద 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకొస్తే... ఆ ఆర్డినెన్స్ కి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. జనాభా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలోని కమిషన్ బాధ్యతలను ఎందుకు సక్రమంగా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

### నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

హైదరాబాద్,**జులై12(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి.



## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం

మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి

యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం

ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం

సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ



# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న



వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ– తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# మరోసారి ఢిల్లీకి..!

(మొదటి పేజీ తరువాయి)

సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.

జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



# కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...

## కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!

### నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు

**జులై12(జర్నలిస్ట్ వార్త):**
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్–కలకత్తా (ఐఐఎం–కలకత్తా) విద్యార్థినిపై అదే విద్యాసంస్థకు చెందిన ఓ విద్యార్థి అత్యాచారం చేశాడు. బాయ్స్ హాస్టల్ లో అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు హరిదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయగా, దాని ఆధారంగా నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటోంది. అయితే, మానసిక సమస్యలకు కౌన్సెలింగ్ ఇస్తానని ఆ యువకుడు సదరు బాధితురాలిని తమ హాస్టల్‌కు ఆహ్వానించాడు. అక్కడ ఆమెకు మత్తు కలిపిన పానీయం ఇవ్వడంతో ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు గుర్తించింది. ఈ విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితుడు బెదిరించినట్లు కూడా ఆమె ఆరోపించారు. నిందితుడైన విద్యార్థిని శుక్రవారం రాత్రే అదుపులోకి తీసుకుని, శనివారం లాంఛనంగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవలే కోల్‌కతాలోని ఓ లా కాలేజీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన తర్వాత ఈ సంఘటన వెలుగులోకి రావడం గమనార్హం.

# రిజర్వేషన్ల వ్యతిరేకులకు సంఘ బహిష్కరణ

హైదరాబాద్:**జులై12(జర్నలిస్ట్ వార్త):**
బీజేపీ పాలిత రా ష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినె న్స్ తీసుకువచ్చినందుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ల చైర్మ న్లు, పార్టీ బీసీ నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహే ష్ కుమా ర్ గౌడ్,మంత్రులు కొండా సురేఖ, జూ పల్లి కృష్ణా రావు, ఈరపత్రి అనిల్, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన చాలా పకడ్బందీగా చేశామని, వ్యక్తులు స్వయంగా తమ వివరాలను ప్రకటించారని వివరించారు. కులగణన డేటా 100 శాతం డిజిటలైజేషన్ చేశామని, భవిష్యత్తులో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటా భద్రపరిచామని చెప్పారు. దేశంలో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్ అని, దేశానికి తెలంగాణ కులగణన రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ కొనియాడారని అన్నారు. బీసీ రిజర్వేషన్ ఫలాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని, ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం**

100 ఏళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని తెలిపారు. కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారని, రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం అని పునరుద్ఘాటించారు. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత తదని, పీసీసీ అధ్యక్షుడిదని స్పష్టం చేశారు.

కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాదిలో పూర్తి పారదర్శకంగా ,పక్కా గా కులగణన పూర్తి చేశామని అన్నారు. ఫిబ్రవరి 4ని సామాజిక న్యాయ దినోత్సవం గా



ప్రకటించుకున్నామని, అసెంబ్లీతో పాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించామని, అందరి అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారని, కులగణనకు తాము వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలనిజంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు16 పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026 లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని, తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసిందని అన్నారు.

**చిత్తశుద్ధి లేనిది బీజేపీకే**

బీసీ రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారని, చిత్తశుద్ధి లేనిది బీజేపీకి అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేర్చి చట్టబద్దత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దీనిని సాధించాలని కోరారు. మోడీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడినని, ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలన్నారు. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలని, రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా తాను సిద్ధమన్నారు. ఏం చేయాలో చెప్పండి..అర్ధరాత్రి కూడా మంత్రి వర్గం సమావేశం ఏర్పాటు చేస్తానని, రిజర్వేషన్ల విషయంలో తనను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదన్నారు.

**నా నిబద్ధతను ప్రశ్నించలేరు**

నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశామన్నారు. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసిందరన్నారు. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారని, కేసీఆర్ ఇప్పుడు వాళ్లను తమ పైకి ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఆ చట్టంలో పేర్కొన్న యాభై శాతంనిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తానేనని, తనకు తోడుగా రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలని కోరారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తానని చెప్పారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పైన కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం అని, 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలని సీఎం అన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

## మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

విశాఖపట్టణం,**జులై12(జర్నలిస్ట్ వార్త):**అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు–, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్–లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు–, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

# ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

**జులై12(జర్నలిస్ట్ వార్త):**
ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన అఖండ్ భారత్ చిత్రపటంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఈరోజు కౌంటర్ ట్వీట్ చేసింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ్ భారత్ చిత్రపటాన్ని మాధవ్ బహూకరించారు. ఈ చర్యతో 'ఎక్స్' వేదికగా జరుగుతున్న విమర్శలకు తెలంగాణ బీజేపీ గట్టిగా బదులిచ్చింది.అఖండ భారతావని యొక్క అమోఘమైన చరిత్రను తెలియజేసే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అనేది కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంటుందని తెలంగాణ బీజేపీ తన ట్వీట్‌లో పేర్కొంది.మాధవ్ ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి అభినందనలు తెలియజేశారని, భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఒక చిత్రపటాన్ని అందజేసి తమ ఆప్యాయతను, సోదర భావాన్ని, తెలంగాణ పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఆ పార్టీ తెలిపింది."తెలుగు ఐక్యతపై రాజకీయ గీతలు గీసేవారు చరిత్ర ముందు లొంగిపోక తప్పదు" అంటూ మాధవ్ తన ట్వీట్‌ను ప్రారంభించారు. ఓట్ల కోసం ఫోటోల్లో గీతలు గీసి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు."నేను ఒక జాతీయవాదిని. ఒక గర్వించదగిన తెలుగువాడిని. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో, శాసనాల్లో చురుకుగా పనిచేశాను. తెలంగాణ పట్ల, ఆ గొప్ప సంస్కృతి పట్ల నాకు ఉన్న ప్రేమ, గౌరవం రాజకీయ విమర్శలకు అతీతం. రజాకార్లను పొగిడే, నిజాం వారసుల ముందు తల వంచిన వారికి, తెలంగాణ ప్రజల హృదయాలలో ప్రతిఫలించే సంస్కృతి, జాతీయత, సమానత్వం అనే విలువలు ఎప్పటికీ అర్థం కావు. నాకు సోదర తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని ఎవరూ తగ్గించలేరు, మార్చలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

# ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

హైదరాబాద్,**జులై12(జర్నలిస్ట్ వార్త):** వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్ఆర్ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు– అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు– చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు– చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ–వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

# అనురాగ్ యూనివర్శిటీలో ప్రమాదం

హైదరాబాద్:**జులై12(జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్శిటీలో ఈ ఉదయం ప్రమాదం జరిగింది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడ్డ కూలీలను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు కూలీల పరిస్థితి విషమంగా ఉంది. వీరు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. యూనివర్శిటీ సిబ్బంది మీడియాను కూడా లోపలకు అనుమతించలేదు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆసుపత్రికి చేరుకున్నారు.

# సిఆర్పిఎఫ్ కేటాయించిన స్థలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించాలి

## కాకతీయ యూనివర్సిటీలో కబ్జాకు గురైన భూములను వెంటనే రికవరీ చేయాలి

**యూనివర్సిటీ ప్రస్తుత 650 ఎకరాల పైచిలుకు భూమి చుట్టూ వెంటనే ఫెన్సింగ్ వాల్ నిర్మించాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్ డిమాండ్**

**గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీ భూమి సిఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్ చేతిలో ఉంది.. అప్పుడు మాట్లాడకపోవడంలో అంతర్యం ఏంటి..??**




**కేయూ క్యాంపస్/జులై 12(జర్నలిస్ట్ వార్త):** సిఆర్పిఎఫ్ కేటాయించిన స్థలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించాలని, కాకతీయ యూనివర్సిటీలో కబ్జాకు గురైన భూములను వెంటనే రికవరీ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాష బోయిన సంతోష్ లు మాట్లాడుతూ యూనివర్సిటీకి దాదాపు మొత్తం ఉండవలసిన భూమి 700 ఎకరాలు దానిలో కొంత భాగం రేడియో స్టేషన్, ఫిల్టర్ బెడ్, పోలీస్ స్టేషన్, గురుకులాలు తదితర వాటికోసం కేటాయించిందని, ఇందులో కొంత భూమి కబ్జా కూడా గురైందని, ఇందులోనే కొంత భూమి గతంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ అవసరాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 650 ఎకరాల పైచిలుకు భూమి యూనివర్సిటీ చేతిలో ఉందని, దీని వెంటనే హద్దులు గుర్తించి కబ్జా గురైన భూమిని వెంటనే రికవరీ చేసి ఫెన్సింగ్ వాల్ నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.అదేవిధంగా వర్సిటీ భూముల నుండి గతంలో ఎకరాలు సిఆర్పిఎఫ్ బెటాలియన్ అవసరాలకు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం సిఆర్పిఎఫ్ బెటాలియన్ మణిపూర్ కు తరలి వెళ్లడం జరిగిందని, ఆ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించడంలో తప్పులేదని, ఎందుకంటే ఈ భూములు యూనివర్సిటీ పరిధిలోవి అయినప్పటికీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన మరో ప్రభుత్వ విద్యాసంస్థనే కదా అని చెప్పారు. అయినా ఇన్ని సంవత్సరాలు సిఆర్పిఎఫ్ బెటాలియన్ శాఖ చేతిలో వర్సిటీ భూమి ఉన్నప్పుడు ఒక్క ప్రెస్ మీట్ కానీ , ఈ భూమి యూనివర్సిటీ తిరిగి కైవసం చేసుకోవాలని ఒక్క డిమాండ్ పెట్టని నాయకులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనగానే గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు.గతంలో కూడా యూనివర్సిటీ భూములలో గురుకులాలకు స్థలం కేటాయించారని, ఆ స్థలంలో గురుకులాలు బిల్డింగ్స్ నిర్మాణం కూడా చేయడం జరిగిందని, కొన్ని రోజులు నడిచిన గురుకులాలలో అనివార్య కారణాలవల్ల వారు ఖాళీ చేసి వెళ్లారని, ప్రస్తుతం గురుకుల భవనాలు యూనివర్సిటీకి హాస్టల్స్, రూపంలో ఉపయోగపడుతున్నాయన్నారు. గతంలో గురుకులాల పేరుపై బిల్డింగ్ నిర్మాణం జరిగిన యూనివర్సిటీ పేరుపైనే బిల్డింగ్స్ ఉన్నాయని, కాబట్టి ఉన్నత ప్రమాణాలతో 200 కోట్ల రూపాయలు బడ్జెట్ తో వచ్చిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల గత కొంతకాలంగా సిఆర్పిఎఫ్ చేతిలో ఉండి ప్రస్తుతం ఖాళీ అయిన ఆ స్థలంలో కట్టడం తప్పులేదని, కడితే అడ్డుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానించి విచ్చలవిడిగా పెంచి పోషించి, వర్సిటీ కనీస అవసరాలను పట్టించుకోకుండా సరైన బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూములను రికవరీ చేయకుండా, తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో విద్యారంగాన్ని గాలికి వదిలేసి, ప్రస్తుతం ఈ ప్రభుత్వం, వర్సిటీ పాలకమండలి ఖాళీ అయిన సిఆర్పిఎఫ్ స్థలాన్ని కైవసం చేసుకుని అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉపయోగపడే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రపోజల్స్ పంపగానే బీఆరెస్ వీ లాంటి విద్యార్థి సంఘం వ్యతిరేకించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కాబట్టి ఏఐఎస్ఎఫ్ కేయూ కౌన్సిల్, హన్మకొండ జిల్లా సమితి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాదరంగా ఆహ్వానిస్తున్నదని, వెంటనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రతిపాదనలు పూర్తి చేసి నిర్మాణాలు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.

# తల్లాడ సర్పంచ్ బరిలో షేక్.






**తల్లాడ/జులై12(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో తల్లాడకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా కలం ఖమ్మం జిల్లా స్టాపర్ షేక్. మెహరాజ్ (రోబో) ఉండనున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో 41శాంతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ బిసి రిజర్వేషన్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీసీ మైనార్టీ వర్గానికి చెందిన రోబో సర్పంచ్ బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ మేరకు తన వర్గానికి సమాచారం అందించారు. గతంలో జనరల్, ఎస్సీ, ఎస్టీ సర్పంచులు విజయం సాధించారు. ఈసారి బిసి సామాజిక వర్గానికి చెందిన వారితో పాటు ముస్లిం నాయకులు కలిస్తే గెలుపు తనదే అవుతుందని భావించి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు.

# అన్నే మోహనరావు మృతి బాధాకరం



**మధిర/జూలై12(జర్నలిస్ట్ వార్త):** మధిర మండలం మాటూరుపేట వాస్తవ్యులు అన్నే మోహనరావు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతిచెందారు.శనివారం మాటూరుపేట లో వారి స్వగృహంలో వారి భౌతిక కాయాన్ని దర్శించిన ఖమ్మం జిల్లా పార్లమెంటరీ నియోజక టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ పుతుంబాక శ్రీ కృష్ణప్రసాద్ నాయకులు మాదల రామరావు రాంబాబు ఖమ్మం జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి మధిర మండల టీడీపీ ఉపాధ్యక్షులు సొసైటీ సభ్యులు మాదల నరసింహారావు తదితరలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేసారు. అన్నె మోహన్ రావు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితు లై సేవలందించారని మాటూరు పేట సర్పంచ్ గా పని చేసి అందరి మన్నలను పొందారని రామనాథం అన్నారు.ద

# కాంగ్రెస్ పార్టీ నుండి చేడుపాక వెంకట్ సస్పెండ్

**రాయపర్తి/జులై12(జర్నలిస్ట్ వార్త):**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చెడుపాక వెంకట్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల రాజీ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండగా,క్రమశిక్షణ చర్యలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# మల్లారెడ్డిని సన్మానించిన వోడితల ప్రణవ్



**హుజురాబాద్/జూలై12(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన కటుకూరి మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు శనివారం సన్మానించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో మల్లారెడ్డి నివాసంకి వెళ్లి ప్రణవ్ బాబు మల్లారెడ్డికి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో 1992 లో ఉద్యోగంలో చేరిన మల్లా రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ గా హుజురాబాద్ ప్రాంతంలో 30 ఏళ్ళ పాటు విధులు నిర్వర్తించారన్నారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది సిరిసిల్ల, జగిత్యాల సబ్ డివిజన్లో పని చేసి జూన్ 30 న పదవి విరమణ పొందారన్నారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో అంతకుముందు కొన్నేళ్లపాటు రిపోర్టర్ గా పని చేసి వార్త మల్లన్న గా ఈ ప్రాంతానికి సుపరిచితుడయ్యారు. విరమణ ఉద్యోగానికే తప్ప ప్రజా సేవకు కాదని, భవిష్యత్తులో ప్రజాసేవ చేసే అవకాశం వస్తుందని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి/జులై12(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏకే తండ గ్రామానికి చెందిన హలవత్ సూర్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ సంకీర్తన హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయలు అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,%ూ==% ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్,మాజీ సర్పంచ్ మూడు రవీందర్,మాలోత్ వసుందర్,మాజీ ఉప స.ర్పంచ్ మునావత్ రవి, హలవత్ రమేష్, హలవత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**రాయపర్తి/జులై12(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ క్లస్టర్,గ్రామ కో ఆర్డినేటర్ లతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్,మండల కో ఆర్డినేటర్లు పెద్దగాని సోమయ్య,జినుగు సురేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాచర్ల ప్రభాకర్,ఆకుల సురేందర్ రావు,పెండ్లి మహేందర్ రెడ్డి,భూక్యా సమ్మయ్య,మచ్చ నిలయ్య,చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,కుందూరు గోపాల్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్,చేవ్వ కాశినాదం తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ గోర్ సేనా మండల అధ్యక్షుడిగా మురావత్ రాజు ఎన్నిక.





**వేలేరు/జులై12(జర్నలిస్ట్ వార్త) :** వేలేరు మండలకేంద్రంలోని మురావత్ రాజు నివాసంలో సేవాలాల్ గోర్ సేనా మండలకమిటి వ్యవస్థాపకుడు లీగల్ అడ్వైజర్ ఆంగోతు సాబయ్యఆద్వర్యంలో శనివారం సేవాలాల్ గోర్ సేనా మండల కమిటీని ఎన్నుకోడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా మురావత్ శంకర్ నాయక్ హాజరుకాగా కమిటీ అధ్యక్షుడుగా మురావత్ రాజు, కార్యదర్శిగా మాలోతు శ్రీకాంత్ ఉపఅధ్యక్షుడు మురావత్ భాస్కర్, ముఖ్యసలహాదారులు మురావత్ లక్ష్మణ్ నాయక్, కమిటీసభ్యులు మురావత్ అఖిల్, మురావత్ లి0గన్న, రాజేశ్, నరెందర్, నాగరాజు, తిరుపతి, సంతోష్, మోహన్ లను ఎన్నుకున్నారు ఈసంధర్భంగా రాజు మాట్లాడుతూ నాపై నమ్మకముతో సేవాలాల్ గోర్ సేనా మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ మండలంలోని గోర్ జాతిని ఐక్యం చేసి అభివృద్ధికోసం కృషిచేస్తానని తెలిపారు.

# ఘనంగా మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు...

## - వేడుకల్లో పాల్గొన్న పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్



**హుజురాబాద్/జూలై12(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత జన్మదిన కేక్ కట్ చేయగా ఆమెకి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు దశరథం, ఎర్ర రవీందర్, బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షురాలు ఆలేటి సుశీల, సీనియర్ నాయకులు కనుమల్ల రామకృష్ణ, కిరణ్ రెడ్డి, సలీం, ఉప్పు శ్రీనివాస్, మోరె తిరుపతి, సొల్లు సునీత, రిబ్క, మల్లీశ్వరి, మిడిదొడ్డి శ్రీను, ఉమాశంకర్, కొలిపాక రమేష్, గణేష్, కల్పన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుష్పలతకు శుభాకాంక్షలు తెలియజేసారు.



కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం

# 79.50 లక్షల నిధుల మంజూరు

-ప్రొసీడింగ్ కాపీని అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్

**కమలాపూర్ మండల కేంద్రంలో 8,87,500/- విలువ చేసే 26 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్**



**హుజురాబాద్/జులై12(జర్నలిస్ట్ వార్త)**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నుండి విడిపోయి స్వతంత్ర మార్కెట్ గా ఏర్పడిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ చాంబర్, మరియు మీటింగ్ హాల్ లేకపోవడం వలన సిబ్బందికి నిర్మించిన కార్యాలయంలోనే ఇప్పటివరకు నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ కార్యకలాపాలు నిర్వహించడం జరిగింది. మరియు 15 ఎకరాల పరిధి కలిగిన మార్కెట్ చుట్టూ ఉండబడిన ప్రహరీ గోడ కొంత భాగం వరదల వలన కూలిపోవడం జరిగింది .మార్కెట్ యార్డులో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఒడితల ప్రణవ్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లగా, వారి రికమండేషన్ తో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు, రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చొరవతో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు %=o% 79.50 లక్షల నిధులను తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ నుండి మంజూరి చేయడం జరిగింది.ఇట్టి నిధుల మంజూరు కి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి, నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారికి మార్కెట్ పాలకమండలి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తో పాటు డైరెక్టర్స్ సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్, ఆకినపల్లి బిక్షపతి , ఓర్సు తిరుపతి, కెత్తే విజయేందర్ ,జనగాని శివకృష్ణ ,నిగ్గుల లింగయ్య, యాకోబు భాష, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మూకర విజయరావు



**కల్లూరు/జులై12(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చంద్రుపట్ల గ్రామ పంచాయితీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూకర విజయరావు ని శనివారం స్థానిక ఎమ్మెల్యే నియమించారు.ఈ సందర్భంగా విజయ రావు మాట్లాడుతూమండలం నుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టం పడి పని చేసినందుకు గుర్తింపు గా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా, ప్రతి గ్రామ పంచాయితీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు మండలం లో ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలని మండల ప్రజలందరికీ తెలియచేసి పథకాల ప్రాముఖ్యతని ప్రజల్లోకి తీసుకోని వెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని, అలాగె సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నుకోవడానికి కృషి చేసిన మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## నేడు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు

సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ/జులై12(జర్నలిస్ట్ వార్త) :**



మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం. ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా శనివారం నిర్వహించిన రక్త పరీక్షలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నేడు సభ్యుల కొరకు నిర్వహించ తలపెట్టిన మెగా హెల్త్ క్యాంప్ కోసం ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సభ్యుల రక్త నమూనాలు సేకరించారు. ఈ పరీక్షల ఆధారంగా ఆదివారం నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్యం అందించనున్నారు. ఆదివారం నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంప్ లో భాగస్వామ్యం కావాలని ఎంఎల్ఏ రాజేందర్ రెడ్డిని కోరిన వెంటనే రక్త నమూనాల సేకరణ జరుగుతుందని తెలిపారు. ప్రెస్ క్లబ్ కు వచ్చి జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు.ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా నిలుస్తానని అన్నారు. హెల్త్ క్యాంపు లో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో, ఫిజీషియన్ లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు సేవలు అందించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్ లో అందుబాటులో ఉంటాయని, సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 124 మంది సభ్యులు రక్త పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం,బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, వర్థెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, సాజీద్, టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన సిఎంకు, పిసిసి ఛీఫ్, మంత్రులకు ధన్యవాదాలు

బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల పోరాట విజయమే

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్

**హనుమకొండ/జులై12(జర్నలిస్ట్ వార్త) :**



ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. క్యాబినేట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.


ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని వేణుగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని, చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34 శాతం అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పంజల మధు గౌడ్, తెల్ల సుగుణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు మాదం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా జిల్లా నాయకురాలు, తెల్ల సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..!

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.

**-ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం.-స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.**

హైదరాబాద్:**జులై12(జర్నలిస్ట్ వార్త):**




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వుషన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభు త్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది.

**బిఫ రిజర్వేషన్ల పెంపుతో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.**

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా, 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించినప్పటికీ, 76 స్థానాల్లో, సర్పంచ్ స్థానాలను 70 కేటాయించినప్పటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు, ఎంపీటీసీ స్థానాలు 57, సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే, మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

# ఎనర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!



సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్- మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.

# సప్తమి తప్పు చేసిందా...!



కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది. మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.


# సూపర్ స్టార్ ను ఏడిపించిన బుక్



సూపర్ స్టార్ రజినీకాంత్. ఆయన స్క్రీన్ పై కనిపిస్తే చాలు చూద్దామనుకునే అభిమానులు ఎంతో మంది ఉన్నారు. తన స్టైల్, స్వాగ్ తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను అందుకున్న రజనీకాంత్ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. స్క్రీన్ పై ఆయన తన స్టైల్ లో అలా నడుచుకుంటూ వస్తున్నప్పుడు ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తే ఆయన క్రేజ్ ఏంటనేది అర్థమవుతుంది. ఏడు పదుల వయసులో కూడా రజినీకాంత్ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. జైలర్ సినిమా తర్వాత సూపర్ ఫామ్ లోకి వచ్చిన రజినీ ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కాగా రజినీకాంత్ రీసెంట్ గా ఓ ఈవెంట్ కు హాజరయ్యారు. వెంకటేషన్ రాసిన గొప్ప నవల వేల్పారికి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి రజినీకాంత్ చీఫ్ గెస్టుగా హాజరై అసలు ఇలాంటి కార్యక్రమానికి 75 ఏళ్ల ఏజ్ లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని స్లో మోషన్ లో నడవడం తప్ప బుక్స్ గురించి పెద్దగా తెలియని తనను ఎందుకు పిలిచారా అని షాకయ్యానని అన్నారు. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తాను మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ అయిందని, అందుకే ఈసారి ఎంతో ఆచితూచి మాట్లాడతానని పేర్కొన్నారు. ఏం మాట్లాడాలనేది విజ్ఞానం నేర్పితే ఎలా చెప్పాలనేది టాలెంట్ చెప్తుందని, అది ఎంత చెప్పాలనేది స్టేజ్ డిసైడ్ చేస్తుందని, కానీ ఏం చెప్పకూడదనే విషయాన్ని మాత్రం మన అనుభవాలు నేర్పుతాయని రజినీ చెప్పారు. అయినా ఇలాంటి ఈవెంట్లకు కమల్ హాసన్ లేదా శివ కుమార్ అయితే సరిగ్గా సరిపోతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తనకు బుక్స్ చదవాలనే ఇంట్రెస్ట్ రామకృష్ణ ఆశ్రమం వల్ల వచ్చిందని, ఇప్పటివరకు ఎన్నో గొప్ప పుస్తకాలను చదివానని చెప్పిన ఆయన కొందరు రచయితల్ని గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచనలు తననెంతో ప్రభావింత చేశాయని చెప్పిన సూపర్ స్టార్ ఆయన రాసిన ఓ పుస్తకం చదివి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వెల్లడించారు.తన స్నేహితుల సూచన మేరకు తాను వేల్పారి బుక్ చదవడం మొదలుపెట్టి పావు వంతు పూర్తి చేశానని, మిగిలిన పుస్తకం సినిమా నుంచి రిటైర్ అయ్యాక పూర్తి చేయాలనుకుంటున్నట్టు తెలిపారు. అయితే వేల్పారి బుక్ ఆధారంగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఓ సినిమా తీయనున్న విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పగా, ఈ బుక్ ఆధారంగా శంకర్ తీయబోచే ఆ సినిమా కోసం తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు రజినీ తెలిపారు.

# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.




# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు- తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్- కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు- వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు- టాక్ వినిపిస్తోంది.